

పొలాల మధ్య చెత్త డంపింగ్

ప్రజాశక్తి - అయినవిల్లి


రోడ్డు పక్కనే వేస్తున్న చెత్త

పచ్చని పంట పొలాలను డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు. మండలంలోని సిరిపల్లి నుంచి నేదునూరు వెళ్లే పచ్చని పంట పొలాల మధ్య గ్రామంలో సేకరించిన చెత్తను వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతుండడంతో రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిత్యం ఈ మార్గంలోనే రైతులు పంట పొలాలకు వెళ్లే క్రమంలో ఆ ప్రదేశం వచ్చేటప్పటికి ముక్కులు మూసుకుని వెళ్లాల్సివస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పంట పొలాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్‌ను జనసంచారం లేని ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

సార్వత్రిక సమ్మె సక్సెస్


అమలాపురంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - యంత్రాంగం

అమలాపురం వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమలాపురం బస్టాండ్ నుంచి గడియార స్తంభం సెంటర్ వరకు భారీ ప్రదర్శన జరిగింది. ఈ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లాలో కార్మిక లోకం కదం తొక్కింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఇతర కేంద్ర కార్మిక సంఘాలు, వివిధ ప్రజాసంఘాలు, సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రదర్శనలు, మానవహారాలు జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి తహశీల్దార్లకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు, చట్టాలను కాలరాచేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. కార్పొరేట్ కంపెనీలకు కార్మికుల శ్రమను దోచుపెట్టేలా కూటమి ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంపుదల చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను వీడకపోతే తగిన గుణపాఠం తప్పదని ప్రజాసంఘాల నేతలు హెచ్చరించారు.



ఆలమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


కాట్రేనికోనలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు


మండపేటలో ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు

సందర్భంగా జరిగిన సభలో మాజీ ఎంఎల్‌సి ఇళ్ళ వెంకటేశ్వరరావు, పూర్వ ఎఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్య క్షులు కె.సత్తిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వర రావు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు వచ్చి కార్మికులను దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ ఈ నల్ల చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరించేలా కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా చట్టాలను మార్పు చేస్తుందని, ఈ చట్టాల వల్ల భవిష్యత్తులో హక్కుల కోసం పోరాడే పరిస్థితి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఆశ, అంగన్‌వాడీ, మిడ్డే మీల్స్, బేవరేజ్ హమాలీ, ఆటో వర్కర్ల యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, ఆర్‌టిసి ఉద్యోగులు, మెడికల్ రిప్స్ యూనియన్ తదితర సంఘాలు నేతలు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎన్‌టివి.సుబ్బారావు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు వాసంశెట్టి సత్తిరాజు, ఉటాల వెంకటేష్, మోకా శ్రీనివాస్, నిమ్మకాయల శ్రీనివాస్, ఎం.బాస్కరరావు, మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, జి.దైవకృప, పార్వతి, బి.ఈశ్వరి, లోవలక్ష్మి, టి నాగవరలక్ష్మి, కె.శంకర్, పి.శివ, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** స్థానిక మార్కెట్ సెంటర్ నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ప్రజా సంఘాల నాయకులు మేడిశెట్టి దుర్గమ్మ, శ్రీదేవి, మలక సుభాషిణి, పెంకె సత్యనారాయణ, పి.రాము, కె.సత్యవేణి, గోరిపర్తి రాజు, పిల్లి వెంకటరావు, నాగరాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు. **మండపేట** మండపేటలో సిఐటియు, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. కార్మికులకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సురేంద్రకుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు కృష్ణవేణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. **ఆలమూరు** సిఐటియు, ఇతర కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ప్రకాష్‌బాబుకు అందజేశారు. ఈ ధర్నాకు యుటిఎఫ్ నేత రమణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** సిఐటియు నాయకురాలు పి.వీరీగంగారత్నం ఆధ్వర్యంలో కార్మికులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ వివిఎస్.దివాకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.పద్మావతి, జె.భద్రకాళి, సహకార సంఘ ఉద్యోగులు ఆకుల సూర్యప్రభాకరరావు, మంచెం బాబి, పోలిశెట్టి దుర్గా ప్రసాద్, సలాది గణేశ్వరరావు, కూసంపూడి శ్రీనివాసరాజు, చిక్కం లింగయ్యనాయుడు, ఇతర కార్మికులు పాల్గొన్నారు. **మామిడికుదురు** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, మిడ్ డే మీల్స్, ఆశ కార్యకర్తలు, తదితర ప్రజాసంఘాల నాయకుల పర్యవేక్షణలో మండల రెవెన్యూ కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ సునీల్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అంద జేశారు. **కాట్రేనికోన** సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు స్థానిక మావుళ్ళమ్మ గుడి సెంటర్ నుంచి మండల రెవెన్యూ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వ హించారు. అలాగే స్థానిక డిసిసిబి బ్యాంకు వద్ద పిఎసిఎస్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎర్రంశెట్టి రామచంద్రరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, మోహన్‌రావు, పిఎసిఎస్ సిఇఒలు రామకృష్ణంరాజు, ప్రసాద్, సీతారామారావు, శ్రీనివాస్, నాగేంద్ర పాల్గొన్నారు. **సఖినేటిపల్లి** స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశ, మిడ్డే మీల్స్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లాబత్తుల పుల్లేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. **ముమ్మిడివరం** స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు ధర్నా నిర్వహించారు. తొలుత జాతీయ రహదారి నుంచి పోలీస్ స్టేషన్ సెంటర్, బల్లాగేటు మీదుగా ఎయిమ్స్ కాలేజీ వద్ద బైపాస్ సెంటర్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. బైపాస్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి ఇళ్ళ వేంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆశ, మిడ్డే మీల్స్ కార్మికులు, కాంటాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం, మేషన్ అండ్ కార్పెంటర్ యూనియన్, జట్టు కూలి సంఘం, ఓలుపు, దింపు కార్మిక సంఘాల కార్మికులు పాల్గొన్నారు. **రావులపాలెం** కేంద్ర కార్మిక సంఘాలు, సిపిఎం, సిపిఐ, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళా వెంకట్రావు జంక్షన్ నుంచి హైవే మీదుగా రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు వెంకటలక్ష్మి, సూర్యకళ, గౌరీ, లక్ష్మీ, సత్యవేణి, రాంబాబు, రమేష్ పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** స్థానిక ఎల్‌ఐసి కార్యాలయం వద్ద ఎల్‌ఐసిసిఒఐ యూని యన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్‌వీరభద్రరావు, సెక్రెటరీ జి వినాయకరావు, ట్రెజరర్ డి.శివస్వామి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎ.నాగేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి.కనకమహాలక్ష్మి, అమలాపురం ఎంప్లా యిస్ యూనియన్ అధ్యక్షులు పిఆర్‌కె.అర్జున్, సెక్రెటరీ ఎ.వీరేంద్ర, జాయింట్ సెక్రెటరీ శ్రీహరి, పెన్షన్స్ అసోసియేషన్ తరపున పి.కామేశ్వరరావు, ఆనందరావు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, ప్రజాసంఘాలు


రావులపాలెంలో ర్యాలీ చేస్తున్న ఆశ, అంగన్‌వాడీ, సిఐటియు కార్యకర్తలు


సఖినేటిపల్లిలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు



అమలాపురం రూరల్‌లో ఎల్ఐసి ఉద్యోగుల నిరసన


మామిడికుదురులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు



ముమ్మిడివరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు


ఉప్పలగుప్తంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ, ఆశ, మిడ్డేమీల్స్ కార్మికులు

పిఎసిఎస్‌లకు త్రీ మ్యాన్ కమిటీల ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రభుత్వం త్రీ మెన్ కమిటీలను ఎంపిక చేసింది. ఈ నెల 30 తర్వాత ఆయా కమిటీలు సొసైటీల నిర్వాహణ బాధ్యతలు స్వీకరించనున్నాయి. ఈ మేరకు సొసైటీల స్పెషల్ సెక్రటరీ 468 సొసైటీలకు జిఒ నెంబర్ 543ను విడుదల చేశారు. రామచంద్రపురం సొసైటీ కమిటీ సభ్యులుగా పిల్ల సత్యనారాయణఫణి, పోలిశెట్టి వెంకటరమణ, ముమారెడ్డి పద్మశ్రీ ఎంపికయ్యారు. చోడవరం సొసైటీకి నూనె లక్ష్మయ్య, చటకాల రామదాసు, రెడ్డి వీర రాఘవులు ఎంపికయ్యారు. ద్రాక్షారామ సొసైటీకి ముప్పనపల్లి గణేష్, అల్లం రామకృష్ణ, అల్లక మల్లికార్జునరావు ఎంపికయ్యారు. కందులపాలెం సొసైటీకి వైట్ల శ్రీనివాసరావు, నరాల నాగేశ్వరరావు, గుంటూరు చిన్నవీర్రాజు ఎంపికయ్యారు. ఉండూరు సొసైటీకి మేడిశెట్టి రాధాకృష్ణమూర్తి, చోడిశెట్టి వీరభద్రరావు, రాయుడు లోవప్రసాద్ ఎంపికయ్యారు. వేగాయమ్మపేట సొసైటీకి మేక జానకిరామయ్య, కాకి అప్పారావు, గుబ్బల శ్రీనివాసరావు, వేలంపాలెం సొసైటీకి చిట్టూరి జానకిరామకృష్ణ, దంబాల వీరభద్రరావు, సుంకర సత్తిరాజు, వెల్ల సొసైటీకి కొమ్మిరెడ్డి కోదండరాముడు, కుక్కల సూరిబాబు ఎంపిక య్యారు. కె.గంగవరం మండలంలోని దంగేరు సొసైటీకి ఓబిలినేని సీతారామయ్య, దంగేటి విజయఅన్నపూర్ణ, మోర్త చిన్నసత్తయ్య ఎంపికయ్యారు. ఎ.గంగవరం సొసైటీకి నేమాని సత్యనారాయణ, అల్లూరి శ్రీనివాసరావు, గంగాపాత్రుల కాశీవిశ్వనాథ్, కుందూరు సొసైటీకి జగతా వెంకటరమణారావు, నెక్కంటి బాబు, కడియాల ధనరాజు ఎంపికయ్యారు. పామర్రు సొసైటీకి చంద్రు వీరవెంకటసత్యనారాయణ చౌదరి, దేవరపల్లి వెంకటరమణ, సుందరపల్లి వీరభద్రరావు, పాణింగపల్లి సొసైటీకి బలుసు వీర వెంకటకృష్ణప్రసాద్, వాసంశెట్టి రమణ, పెందుర్తి శేషయ్య, వట్రపూడి సొసైటీకి దూడల నరేష్, దొడ్డిపట్ల సత్య సాయిరాం, సుందరపల్లి మురళీకృష్ణ, ఉడుముడి సొసైటీకి గాలి మకరజ్యోతి, కొమ్ము వెంకటరావు, దాసరి జాన్ ఎంపికయ్యారు. ఎర్రపోతవరం సొసైటీకి సాపిరెడ్డి విశ్వనాథ్‌బాలాజీ, మల్లిపూడి మోహన్‌రావు, శీలం వెంకట్రావు, కుడుపూరు సొసైటీకి పత్తి సూర్యనారాయణ, మేడినీడి సత్యనారాయణచౌదరి, మేడిశెట్టి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. వీటితోపాటు మసకపల్లి, అముజూరు సొసైటీలకు కమిటీలను ఎంపిక చేయాల్సివుంది.

కుట్టు శిక్షణ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఎంపిడిఒ ఎ.రాజు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులు నిర్వహించే లీడర్లకు పలు సలహాలు, సూచనలు అందజేసి విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. 70 శాతం హాజరు తప్పక ఉండాలని, లేనిపక్షంలో వారికి లబ్ది చేకూరదని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి మాజీ ఛైర్మన్ ఆకుల రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య సిబ్బంది తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని డిఎల్‌డిఒ రాజేశ్వరరావు సూచించారు. బుధవారం స్థానికంగా పారిశుధ్య కార్మికులు చెత్తను సేకరిస్తున్న విధానాన్ని ఎంపిడిఒ బికెఎస్-ఎస్.వెంకట్‌రామన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటి నుంచి చెత్తను సేకరించే క్రమంలో కార్మికులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు.

మృతుల కుటుంబాలకు పోలీసుల చేయూత

ప్రజాశక్తి - ఆలమూరు

గత నెల 26న విధి నిర్వహణలో హైదరాబాదు వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలమూరు ఎస్‌ఐ మద్దాల అశోక్, ఆత్రేయపురం కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబాలకు జిల్లా పోలీసులు అండగా నిలిచారు. బుధవారం అమలాపురంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన అన్ని పోలీస్‌స్టేషన్‌ల సిఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది కలిసి మృతి చెందిన ఎస్‌ఐ, కానిస్టేబుల్ కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున రూ.8 లక్షలను ఎస్‌పి బి.కృష్ణారావు చేతుల మీదుగా అందజేశారు. అలాగే 2014 బ్యాచ్‌కు చెందిన ఎస్‌ఐలు మరో రూ.68 వేలను అందజేశారు.

గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర పిహెచ్‌సిలో బుధవారం గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ బి.అనంతరామకృష్ణ ఆధ్వర్యంలో గర్భిణులను పరీక్షించి, రక్త పరీక్షలు జరిపి,ఉచితంగా మందులను అందజేశారు. వారిలో ఇద్దరిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించి కపిలేశ్వరపురం సిహెచ్‌సికి రెఫరల్ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ చెకప్ ప్రాముఖ్యత, వేక్సినేషన్, ప్రసవ ప్రణాళిక, ఆసుపత్రి ప్రసవం ప్రాముఖ్యత, 102, 108 వాహనాల వినియోగం, ఇ-జెఎస్‌వై, ఆరోగ్య ఆసరా, తదితర అంశాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లిఖార్జునుడు, డిప్యూటీ హెచ్ఇఒ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశువైద్యుడు శ్రీనివాస్ మృతికి నివాళి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పినపల్ల గ్రామీణ పశువైద్యులు, ఎపి వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్‌చౌదరి మృతి పట్ల పలువురు నివాళులర్పించారు. ఆయన పార్థివ దేహానికి ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, మాజీ ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి, అమరావతి మెట్రో సిటీ ఎండి నల్లమిల్లి రామకృష్ణారెడ్డితోపాటు, పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

సిసి కెమెరాల వితరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ జడ్‌పి హైస్కూల్‌కు పూర్వ విద్యార్థులు సిసి కెమెరాలు వితరణ చేశారు. 2007 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు చిట్టూరి రాము, రెడ్డి మణికంఠ ఇతర స్నేహితులు కలిసి సుమారు రూ.50 వేలు విలువైన సిసి కెమెరాలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పి.శేఖర్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలపై మమకారంతో పూర్వ విద్యార్థులు సిసి కెమెరాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఆని శ్రీనివాస్, కోడి ప్రసాద్, బొడ్డు సూరిబాబు, గణేష్, ఉమా పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సుస్థిర అభివృద్ధిపై ఒకరోజు శిక్షణ

ప్రజాశక్తి - యంత్రాంగం


మామిడికుదురులో మాట్లాడుతున్న ఎంపిడిఒ భవాని

ఆత్రేయపురం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల పురోగతి సూచిక 2.0పై ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్‌రామన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, ఎఎన్‌ఎంలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్‌డిఒ ఎస్‌టివి.రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్ పాల్గొన్నారు. **ఆలమూరు** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ -2.0పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు సుస్థిర అభివద్ధి, లక్ష్యాలు సాధించే దిశగా తొమ్మిది థిమ్‌లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారిణి స్నేహలత, ఎపిఎం ఎం.ధనరాజు, ఎపిఒ అరుణకుమారి, శిక్షణ అధికారి వై.అయ్యన్న, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0, 2023-24 ఆర్థిక ఏడాదికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఎఎన్‌ఎం లకు, మండల్ లెవెల్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ భవాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ కె.వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ భూపతిరాజు తులసికృష్ణ అధ్యక్షతన పంచాయతీ రాజ్ సూచిక పురోగతిపై పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పిఆర్‌సి. రాజ్‌కుమార్, పిఆర్ ఎఇ వి.రాధాకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ కె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.


అంబాజీపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - అంబాజీపేట, ఉప్పలగుప్తం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఒ-2ను సవరించి కనీస టైం స్కేల్, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండల రీసోర్స్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. విది నిర్వహణలో మరణించిన ఉద్యోగులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, రిటైర్‌మెంట్ అనంతరం గ్రాడ్యుటి చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఆర్ సి కార్యాలయంలో అందజేశారు. అలాగే ఉప్పలగుప్తంలో జిఒ నెం-2ను సవరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్ల కార్డులతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎన్.గంగాధరరావు, పి.మురళీకృష్ణ, కె.సత్తిబాబు, జె.నాగలక్ష్మి, వి. విజయభాస్కర్, కె.శ్రీనివాస్, ఎంవి.లవకుమార్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భర్త మందలింపు : భార్య ఆత్మహత్య

ప్రజాశక్తి - కొత్తపేట

డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన భర్త తన భార్యను మందలించడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన మనల్లె నాగరవీంద్ర రావులపాలెం సర్వే పామాయిల్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు. సుమారు నాలుగు నెలల క్రితం నాగ గదిలో తన భార్య పావని, కుమార్తెతో కలిసి కొత్తపేట బాబా నగర్ నివాసం ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు నాగ రవీందర్ ఇంటికి వచ్చిన సమయంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి తన భార్యను మందలించాడు. దీంతో ఆమె పక్క గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుంది. ఎంతగా ఆమె బయటకు రాకపోవడంతో చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు బద్దలు కొట్టి ఆమెను కిందకు దించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్టు నిర్ధారించారు. పావని తండ్రి కొండపల్లి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జి.సురేంద్ర తెలిపారు.

రెండు ఇసుక లారీల సీజ్

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండల పరిధిలోని తాళ్లపూడి ప్రక్కిలంక ఇసుక ర్యాంపుల నుంచి ఎటువంటి ఆధారాలు, బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు లారీలను సీజ్ చేశామని టాస్క్ ఫోర్స్ ఎఎస్ఐ జి.గంగాధర్‌రావు తెలిపారు. సీజ్ చేసిన ఈ లారీలను తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - రాజానగరం

తాళాలు పగులగొట్టి ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ.1.15 లక్షల నగదు, 22 కాసుల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో సిఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నార్త్ జోన్ డిఎస్‌పి వై.శ్రీకాంత్ ఈ వివరాలను మీడియాలకు వెల్లడించారు. నామవరం పాత రామాలయం వద్ద ఉంటున్న రేలంగి లోవరాజు కుటుంబం ఈ నెల 2న ఇంటికి తాళం వేసి తలుపులమ్మ లోవ ఆలయానికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపు తీసి ఉన్నాయి. పరిశీలించగా ఇంట్లోని రూ.1.75 లక్షల నగదు, 22 కాసుల బంగారం వస్తువులు చోరీకి గురైనట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సిఐ ప్రసన్నవీరయ్యగౌడ్ కేసు నమోదు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం నలబా సత్యనారాయణ, బెందపూడి రత్నరాజు, ఇసకోటి పవన్‌కుమార్‌లను నిందితులుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. దర్యాప్తు చేపట్టిన సిఐ, ఎస్ఐలు కుమార్, బలసౌరి, నాగార్జున సిబ్బందిని డిఎస్‌పి అభినదించారు.

ఇద్దరు విఒఎల అరెస్టు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలోని పాలగుమ్మి గ్రామంలో డ్వాక్రా రుణాల సొమ్ము స్వాహా చేసిన ఇద్దరు విఒఎలను పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. డ్వాక్రా సభ్యులు కట్టిన సుమారు రూ.20 లక్షల సొమ్మును ఇద్దరు విఒఎలు తమ సొంత అవసరాలకు వినియోగించుకుని స్వాహాకు పాల్పడ్డారన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఈ దర్యాప్తు అనంతరం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట-పెద్దాపురం రోడ్‌లో పూర్ణ ఫంక్షన్ హాలులో బుధవారం సమావేశానికి చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా బ్యానర్లు కడుతుండగా విద్యుదాఘాతంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వైసిపి పట్టణ అధ్యక్షుడు పాగా సురేష్ కుమార్, కార్యకర్త రాజు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆసుపత్రి వద్దకు వచ్చి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం నిమిత్తం వారిని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్, ఆవాల లక్ష్మీ నారాయణ, నేతల హరిబాబు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నువ్వుల గుంట వీధిలో నివసిస్తున్న వీరా దుర్గా వీరభద్ర సాయి (28) బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్టు భావిస్తున్నామన్నారు. బుధవారం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు.



జగ్గిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

కష్టపడే వారికి తగిన గుర్తింపు

ప్రజాశక్తి - అయినవిల్లి

పార్టీ నిర్మాణానికి కష్టపడే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. బుధవారం మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మాదిగలకు వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ పార్టీ పిలుపును మండలాల్లో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ డైరెక్టర్ చెట్ల రామారావు, ఉప సర్పంచ్‌లు ఉండ్రాజవరపు దుర్గారావు, ఆకుమర్తి దుర్గరావు, నాయకులు నవుండ్రు రమేష్, కె.జగన్నాథపురం, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండేటి సురేష్, మంద దుర్గారావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

జిల్లాలోని పలు ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

అలమూరు మండలంలోని గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి అందుకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారు. సుపరి పాలనను చూసి ఓర్వలేక వైసిపి నేతలు బెంబేలెత్తి పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. కపిలేశ్వరపురం మండలంలోని కోరుమిల్లి, వాకతిప్ప, నాగుల చెరువు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.సత్తిబాబు, సర్పంచ్‌లు ఆచంట సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు కుంచె ప్రసన్నకుమార్, సుంకర వెంకటేశ్వరరావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ మోటుపల్లి బాపిరాజు, యండగండి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఆచంట



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

శ్రీనివాస్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, తదితరులు పాల్గొన్నారు. మండపేట మండలంలోని కేశవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల పాల్గొన్నారు. ప్రజలను ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ముమ్మిడివరం మండలంలోని అయినాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెల్లి అశోక్, గుత్తుల సాయి, అర్ధాని శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు, బొంతు నాగరాజు పాల్గొన్నారు. అలాగే నగర పంచాయతి పరిధిలో కాశి రామచంద్రరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి నాగరాజు, మాదేటి వెంకటరమేష్, బడుగు సందీప్‌సాయి, కన్నీడి రవికిరణ్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీకి అప్పన్న ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం

ఈ ఏడాది ఆగస్టు 2 నుంచి 7వ తేదీ వరకు కేరళలో జరగబోయే మాస్టర్స్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బృందం నుంచి అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ సీనియర్ పవర్ లిఫ్టర్ బి. అప్పన్న ఎంపిక య్యాడు. 120 కేజీల విభాగంలో కోనసీమ జిల్లా నుంచి నేషనల్ పోటీలో పాల్గొంటున్న అప్పన్నను బుధవారం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్‌లో జిమ్ లైఫ్ మెంబర్ గారపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకుడు ఆశెట్టి ఆదిబాబు పాల్గొని మాట్లాడారు. క్రీడా జీవితాన్ని కొనసా గిస్తున్న అప్పన్నను క్రీడాకారులు ఆదర్శవం తంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అప్పన్నను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మట్టపర్తి వెంకట సముద్రం, గంగుమళ్ల దొరబాబు, యనమదల పల్లంరాజు, నక్క సుధాకర్ బాబు, మారే వీరేంద్ర, కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు, జిమ్ క్రీడాకారులు అప్పన్నను అభినందించారు.



అప్పన్నను అభినందిస్తున్న జిమ్ నిర్వాహకులు

బిఎల్ఒలకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల పరిధిలో బిఎల్ఒలకు కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్లో బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు మాట్లాడుతూ మండలంలో 62 మంది బిఎల్ఒల్లో 31 మందికి బుధవారం, మరో 31 మందికి శుక్రవారం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులు జిఎస్.చక్రవర్తి, వైవివి.రమణ బిఎల్ఒలు విధి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాయమ్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా వాడపల్లి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో బుధవారం తహశీల్దార్ టి.రాజేశ్వరరావు అధ్యక్షతన స్వచ్ఛ భారత్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ డిసి నల్లం సూర్యచక్రధర్‌రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత వాడపల్లిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఆలయ ప్రాంగణంలోని వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని వ్యాపారస్తులకు సూచించారు.

పేరెంట్ మీట్‌కు వినూత్న స్వాగతం

ప్రజాశక్తి - మామిడికుదురు

మండలంలోని ఈదరాడ హైస్కూల్లో గురువారం నిర్వహించే మెగా పేరెంట్స్ మీట్‌కు వచ్చే వారికి వినూత్న రీతిలో స్వాగతం పలకనున్నట్లు హెచ్ఎం జి.సాయిబాబు తెలిపారు. తమ విద్యార్థులు పేరెంట్ మీట్‌కు ఇంగ్లీషు అక్షరాలుగా ఒదిగి స్వాగతం పలకనున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేయుటకు విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు.

యాత్రికుల సౌకర్యాలపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు సౌకర్యాల కల్పనపై ఎంఎల్ఎ బండారు సత్యానందరావు సమీక్షించారు. బుధవారం ఆలయ కార్యాలయంలో మండల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. స్వామివారిని దర్శించుకునేందుకు తాకిడి ఎక్కువగా ఉంటుందని, వారి సౌకర్యాల కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం జరుగుతున్న పలు పనులను ఆలయ డిసి నల్లం సూర్యచక్రధరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు, ఎంపిడిఒ వెంకట్‌రామన్, పలు ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టివిఆర్. మణిదీప్ సూచించారు. బుధవారం మండలంలోని హసన్‌బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు అధ్యక్షతన పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ కోట ధరణి మట్టి నమూనా హెల్త్ కార్డులు అందజేశారు. వెటర్నరీ అసిస్టెంట్ నరేంద్ర కిసాన్ క్రిడిట్ కార్డ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి - కాట్రేనికోన

నారుమడులు వేసుకునే ముందు రైతులు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.మృదుల అన్నారు. బుధవారం మండలంలోని కందికుప్ప గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె నారుమడులు, విత్తన రకాలు, కౌలు కార్డులు, ఈ పంట నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

వికలాంగుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పారా స్వచ్ఛంద సంస్థ ల్యాంప్ అడ్వకేసీ కో ఆర్డినేటర్ మారే సుబ్బాయమ్మ, సిబిఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు అన్నారు. బుధవారం మండలంలోని సంధిపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తోట భవానీ అధ్యక్షతన పారా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధిస్ట్ సొసైటీ ప్రతినిధులు

బుద్ధునితో నా ప్రయాణం కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - అంబాజీపేట

అభ్యుదయ ఆర్ట్స్ హైదరాబాద్ వారిచే ఈనెల 25న అమలాపురం కిమ్స్ ఎసి ఆడిటోరియంలో ప్రదర్శించే 'బుద్ధినితో నా ప్రయాణం- డాక్టర్ బిఆర్.అంబేద్కర్' అనే పౌరాణిక నాటక ప్రదర్శన కరపత్రాన్ని అంబాజీ పేట బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఆవిష్క రించారు. అంబేద్కర్ ఆశించిన బౌద్ధ భారత దేశాన్ని అంబేద్కర్ కలలను నిజం చేయుటకు పూనుకొను బహుజనవాదులు దమ్మ మహా యాత్రలను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు రాంబోధి కాశి, జిల్లా ఉపాధ్యక్షులు పెట్టా వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు కోలా త్రిమూర్తులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములపర్తి సత్యనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బీర సురేష్, పోలమూరు ప్రసాద్, కుసుమ సత్యనారాయణ పాల్గొన్నారు.

పాసుపోర్టు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, నార్కేడిమిల్లి గ్రామానికి చెందిన పాతూరి సురేష్ , తండ్రి: స్వామి అను నేను నేను ది. 04-07-2025 సం॥రం తేదీన నా పాసుపోర్టును నెం. **R5895849** తీసుకుని నార్కేడిమిల్లి సెంటరుకు వచ్చి జిరాక్సు తీయించుకుని తిరిగి ఇంటికి వెళ్ళుచున్న సమయంలో నా పాసుపోర్ట్ ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల కింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

పాతూరి సురేష్, తండ్రి: స్వామి
నార్కేడిమిల్లి గ్రామం ఆత్రేయపురం మండలం
డి ఆర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 96030 73136

ప్రకటన

నా క్లయింట్ ధర్మవరపు సూరిబాబు, తండ్రి : ఆంజనేయులు (లేటు) వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 11224/2023, 3259/2025, అన్ రిజిష్టర్డ్ విల్లు తేది : 28-7-2004 559/1984ల ద్వారా జరిగి నా క్లయింట్ పేరుపైన ఉన్నది.

షెడ్యూలు ఆస్తి వివరాలు : పూర్వపు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, సామర్లకోట ఎస్ఆర్ఓ ఇలాకా, పెద్దాపురం మండలం, జి.రాగంపేట గ్రామ పంచాయతీ, జి.రాగంపేట గ్రామం ఆర్.యస్.నెం. 326, విస్తీర్ణం 196 చ॥గ॥, స.డోర్ నెం. 1-135 హద్దులు :
తూర్పు : పాలకుర్తి మంగాయమ్మ, పడమర : పాలకుర్తి మంగాయమ్మ ఉత్తరం : పాలకుర్తి మంగాయమ్మ, దక్షిణం : రోడ్డు

ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో గృహరుణం పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కు తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గానీ ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాము.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

మౌలిక వసతులు కల్పించేలా కృషి

ప్రజాశక్తి - అమలాపురం

అంతర్వేది-పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ పూర్తి స్థాయి నిర్వాహణ కొరకు మౌలిక వసతులను కల్పించాలని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధ్యక్షతన మినీ ఫిషింగ్ హార్బర్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిం చారు. హార్బర్లో పూర్తిస్థాయి వసతులు కల్పించే అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వరప్రసాద్ పలు సమస్యలను కమిటీ దృష్టికి తెచ్చారు. సుమారు రూ.30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ మినీ హార్బర్ ప్రాజెక్టు రూ.23 కోట్లు పనులు ఖర్చు చేసి 2023లో అప్పగించడం జరిగిందని తెలిపారు. మిగిలిన రూ.7 కోట్లకు సంబంధించి విద్యుత్ సరఫరా, తాగునీరు, అప్రోచ్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సివుందన్నారు. అప్పట్లో రూ.7 కోట్లను సకాలంలో వినియోగించకపోవడవతో వేరే పనులకు వినియోగించారని ఆయన స్పష్టం చేశారు. జల వన రుల శాఖ ద్వారా టెండర్లు పిలిచి చేపట్టిన ఈ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. ప్రస్తుతం ఈ హార్బర్‌లో 70 పడవలు చేపల ఉత్పత్తులను దిగుమతి చేస్తున్నాయన్నారు. దీనికి పూర్తిస్థాయిలో వసతులు కల్పించిన యెడల రోజువారి సుమారు 200 పడవలు రాకపోకలు సాగించి అధిక చేపల ఉత్పత్తి ఎగుమతి, దిగుమతి లావాదేవీలు జరిగి మత్స్యకారుల జీవనోపాదులు మెరుగుపడతా యన్నారు. ప్రతిరోజు ఈ మినీ హార్బర్ నుంచి సింగపూరు, బెంగుళూరు, గోవా, హైదరాబాదు, ముంబాయి, కేరళలకు చేపల ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయన్నారు. మెనీ హార్బర్‌కు వెళ్లే అప్రోచ్ మార్గం సుమారు 1.75 కిలోమీటర్లు మొక్కలతో ఉందని ఉపాధి హామీ అనుసంధానంతో సుమారు రూ.20 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు వేయించాలని కమిటీ సభ్యులు సూచించారు. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ మినీ హార్బర్‌కు పూర్తిస్థాయి వసతులు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కమిటీ సభ్యులు, అధికారులు, వర్తకులు ఎగుమతిదారులతో ఈనెల 23న సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో ఒక అవగాహన ఏర్పరచుకుని మొత్తం యాక్టివిటీపై అంచనా వేస్తూ అదే స్థాయిలో వసతులు కల్పనకు సమగ్ర ప్రతి పాదనలతో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్‌డిఒ కె.మాధవి, మత్స్య శాఖ ఎడి వర్ధన్, అంతర్వేదిపాలెం సర్పంచ్ శ్రీనివాస్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న ఎంఎల్ఎ, కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న విబిటి.రాజు

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - మండపేట

క్యాన్సర్ వ్యాధి పట్ల క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని పిఎంపి అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి విబిటి.రాజు అన్నారు. బుధవారం స్థానిక ఎఎస్ఎన్ గ్రౌండ్ హాల్లో రాష్ట్ర అధ్యక్షులు కోన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్న రుగ్మతలలో క్యాన్సర్ ప్రమాదకరంగా మారిపోయిందని, దీనిపై విజయం సాధించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలన్నారు. పిఎంపిలు నిబద్ధతతో ప్రాథమికంగా వైద్య సేవలందిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటారని సూచించారు. జాతీయ ఉపాధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ప్రాథమికంగా వైద్య సేవలందుతున్నాయంటే పిఎంపిల ద్వారానే అని అన్నారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం డెల్టా హాస్పిటల్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్, శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ నితిన్ రిమ్మలపూడి, యూరాలజిస్ట్ డాక్టర్ చంద్ర యేళ్ళ, న్యూరాలజిస్ట్ డాక్టర్ దీపక్ శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి సూరంపూడి వీరభద్రరావు, జిల్లా కోశాధికారి మట్టా వీరబాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు బళ్ళా వెంకటరమణ, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KOLLEPARA VENKATA VISWANADH,** S/o. Kollepara Bulliyya, D.No. 12-11-149/2, A.B.Nageswara Rao Street, Rajamahendravaram (Urban), E.G.Distrct, A.P., Pin: 533104, I have changed my name from **KOLLEPARA VENKATA VISWANATH** (Old Name) to **KOLLEPARA VENKATA VISWANADH** (New Name). Hence forth Iam being called **KOLLEPARA VENKATA VISWANADH,** S/o. Kollepara Bulliyya, for all purpose.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 241/2024

Between:
చెక్క వీరన్నబాబు -వాది
మరియు
రెడ్డి అనంతలక్ష్మి -ప్రతివాది

To:
ప్రతివాది: రెడ్డి అనంతలక్ష్మి, W/o. సత్యనారాయణ, హిందు, వయస్సు 58 సం॥లు డోర్ నెం. 3-7, పులగుర్త విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 01-08-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీపరోక్షమున తీర్మానించబడుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
మేడపాటి రవిషణ్ముఖ రెడ్డి
అనపర్తి వాది తరపు అడ్వకేట్
ది.08-07-25 అనపర్తి, సెల్:9849414626

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రామచంద్రపురం
I.A. No. 315/2025, I.P. No. 5/2019

బిట్వీన్:
రెడ్డి రాంబాబు -పిటిషనరు
మరియు
బలుసు వీరకృష్ణ ప్రసాద్, S/o. వీరన్న, వయస్సు 58 సం॥లు, వ్యవసాయం, పానింగిపల్లి గ్రామం, కె.గంగవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు పరిధిలో
-*ప్రపోజ్డు రెస్పాండెంటు నెం.32*

పై నెంబరు గల ఐ.పి. పిటిషను నందు పిటిషనరు ది. 30-12-2024 సం॥ తేదీని I.A. 315/2025 పిటిషను దాఖలు చేసి ప్రపోజ్డు రెస్పాండెంటు నెం. 33 చనిపోయినందున రెస్పాండెంటు 32 అయిన మిమ్మల్ని ఆర్-33 వారసునిగా చేయమని కోరినందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ద్వారా తెలియజేయమని ఆర్డరు వేసినారు. అప్పటినుండి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసులు ఆర్డరు చేసినారు. కావున **ది. 30-7-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది గారు గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకొనవలెను. లేని ఎడల పై నెంబరు గల ఐ.ఎ. 315/2025 పిటిషను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
నేతల మోహనరావు
అడ్వకేట్, కొత్తపేట
రామచంద్రపురం సెల్: 9848973473
09-7-2025 7995189857

IN THE COURT OF THE IVth ADLL DISTRICT JUDGE : KAKINADA
E.A. 40/25 In E.P. 21/21 in O.S. 78/10

Between:
Beedam Reddappa Reddy, S/o. Peddareddappa Reddy, Plot No.102, Chandra Apartments, Kavadiguda, Hyderabad.
...Petitioner/DHR
and
1) **Yellaboina Vani,** D/o. Suryanarayana murthy, Pandavula metta, Peddapuram, Kakinada District.
2) **Yellaboina Durga Devi,** W/o. Apparao, Pandavula Metta, Peddapuram, Kakinada District.
3) **Musini Prasanna,** W/o. Ramana, Panduvula Metta, Peddapuram, Kakinada District.
4) **Yellaboina Naga Devi,** D/o. Suryanarayana Murthy, Panduvula Metta, Peddpuram, Kakinada District.
...Respondents/JDRs

Where as the above named Petitioner/ DHR filed E.P. 21/21against you for execution of sale deed for your appearance in Court you have failed to make appearance in E.P. as well as in E.A. 40/25 and you are evaded to Notices. There by the Hon'ble Court ordered Substituted service of notice by way of publication. The above matter E.A.40/25 is stands posted for your appearence on **24-07-2025** and objection. other wise the petitioner will be decided based on record.

AVASARALA NAGARAJU B.Sc., B.L.
Advocate, #8-13-9/23, Srya Building, Prathap Nagar, Kakinada.
Kakinada. Dt:08-07-2025 Cell: 9912841155

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 494/2024 in O.S. No. 1073/2008

Between:
Achata Subba Raju
Senapathi Lakshmi
...Petitioners/ Defendants
AND
Chirla Venkata Reddy (died) and Others
...Respondents/ Plaintiffs

5. Nallamilli Gandhavathi, W/o. Nallamilli Panasa Rama Reddy, Hindu, aged 56 years, Main Road, Ramachandrapuram, E.G.Dist.,
...5th Respondent/ Plaintiff

పై నెంబరు పిటిషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **జి.కృష్ణ కపూర్**
05-7-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 120/2023 O.S. No. 228/2021

Between:
Dwarampudi Satyanarayana Reddy, S/o. Veerreddy, Business & Cultivation, Door No. 19-12-11, Ratnampeta, Ramachandrapuram, Ramachandrapuram Mandal, E.G.Dt.,
...DHr
Vs
Simhadri Narasamma, W/o. Satyanarayana, Streedhana, Door No. 6-165 (New Door No. 6-174), Torredu, Rajamahendravaram Rural Mandal, E.G.Dt.,
...JDr

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr తాలూకు ఈదిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 11-08-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితూ బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. వేలం షరతులు కోర్టు నజారత్ గారి వద్ద గాని, లేక DHr తరపు న్యాయవాది గారిని గాని అడిగి తెలుసుకొనవచ్చును.

SCHEDULE

District: East Godavari, Mandal: Rajamahendravaram Rural, Sub-Registry: Pidimgoyyi, Village: Torredu.

An extent of 290.4 sq.yards or Ac. 0-06 cts of site out of full extent of Ac. 8-10 cts, covered by R.S. No. 296/1 together with RCC Dhaba house bearing Old Door No. 6-165, New Door No. 6-174, situated in 6th Block of Torredu Village within the Torredu Gram Panchayat area is within the following boundaries.

EAST: 52'.6" feet - Property of Mallina Satyanarayana. **SOUTH:** 49'.6" feet - Site of Sunkavalli Veerraju. **WEST:** 52'.6" feet - Site of Maddukuri Rambabu. **NORTH:** 49'.6" feet - Site of Maareddy Satyanarayana

An extent of 290.4 sq.yards of site together with Dhaba House bearing Door No. 6-174 together doors, windows, terrace, electrical service, ways, water ways and all easementary rights and corporeal and incorporeal rights etc., etc.,

DHr Value: Rs. 15,00,000/-
JDr Velue: not given
Amin Value: Rs. 18,60,000/-
SRO Value: Rs. 17,16,880/-
వేలం తేదీ: 11-08-2025
తదుపరి వాయిదా: 18-08-2025

(శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం)
కర్రి సత్యన్నారాయణరెడ్డి
రాజమహేంద్రవరం DHr తరపు న్యాయవాది
ది.08-7-25 సెల్: 9949563438

In the Court of the Principal Civil Judge (Junior Division), Kovvur
E.P. No. 21/2024
F.D.I.A. No. 7/2022
O.S. No. 357/2019

Between:
Smt. Gadi Ramalakshmi
..D.Hr/ Petitioner/ Plaintiff
AND
Smt. Jakka Malathi
...J.Dr/ Respondent/ Defendant

To:
J.Dr/ Respondent/ Defendant:
Smt. Jakka Malathi, W/o. Somraju @ Somaraju, age 40 years, resident of D.no. 23-12-7/9, Vemuri Residency, Flat No. 302, Opp: ESI Hospital, Penumatsa vari Street, Sajjapuram, Tanuku, W.G.Dt.,

పై నెంబరు E.P. లో సంగతులు తెలియజేయు నిమిత్తం J.Dr/ Respondent/ Defendant అయిన మీకు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను Order 21 Rule 64 క్రింద ఎన్ని పర్యాయాలు E.P. నోటీసులు పంపినప్పటికీ సదరు J.Dr/ Respondent/ Defendant బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా E.P. సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు E.P. లో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 16-07-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా: 16-07-2025

వల్లభశెట్టి సురేష్
D.Hr/ పిటీషనర్/ వాది తరపు అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
06-7-25 సెల్:9299908580

వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం
యి.పి. నెం. 55/2023 ఇన్ ఒ.ఎస్. నెం. 52/2017

బిట్వీన్:
సత్తి విజయలక్ష్మి
-పిటిషనర్/ డి. హెచ్. ఆర్.
మరియు
కట్టా వెంకటలక్ష్మి
-రెస్పాండెంట్స్/ జె.డి. ఆర్

పై నెంబరు యి.పి. నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్‌కు చెందిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తి **ది. 30-7-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. కావల్సిన వారు హాజరు అయ్యి షెడ్యూలు ఆస్తిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ సబ్ రిజిష్ట్రీ, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, రాజమహేంద్రవరం పట్టణం, 23వ వార్డులో గల మంగళవారపుపేట, డోర్ నెం. 23-354, పాత సి.ఎస్. నెం. 42-3-2, కొత్త సి.ఎస్. నెం. 42-3-2/2 గల దాబా ఇల్లుకు కొలతలు, హద్దులు.

1వ ప్రతి:
తూర్పు: కట్టా శ్యామల గారి ఇల్లు మరియు ఇందలి 2వ ప్రతి మరియు నరాల సోమాలమ్మ గారి స్థలము కొంత - 23.3 అ॥. **పడమర:** నరాల సోమాలమ్మ గారి ఇల్లు - 23.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇళ్ళ స్థలము - 12.3 అ॥ **దక్షిణం:** రాజవీధి - 12.3 అ॥.
పై హద్దుల మధ్య *31.2/3 చ॥గ॥లు = 26.42 మీటర్లు స్థలము మరియు యీజిమెంట్ హక్కులతో సహా.*

2వ ప్రతి:
తూర్పు: నరాల సోమాలమ్మ గారి స్థలము - 3.4 అ॥. **పడమర:** 1వ ప్రతి గోడ - 3.4 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి గోడ - 5.0 అ॥. **దక్షిణం:** నరాల సోమాలమ్మ గారి ఇంటి గోడ, రాజవీధి - 5.0 అ॥
పై హద్దుల మధ్య *1.8/9 చ॥గ॥లు = 1.50 మీటర్లు స్థలము మరియు యీజిమెంట్ హక్కులతో సహా.*

3వ ప్రతి:
తూర్పు: ఎమ్.సుబ్బారావు గారి బాత్రూమ్‌ల గోడ - 5.3 అ॥. **పడమర:** మునిని సుబ్బారావు మరియు ఇతరుల ఇళ్ళ స్థలము - 5.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి స్థలము - 6.3 అ॥. **దక్షిణం:** మునిని సుబ్బారావు గారి ఇంటి స్థలము - 6.3 అ॥.
పై హద్దుల మధ్య *3.2/3 చ॥గ॥లులో స్థలము, బాత్రూమ్‌లు, ఇందలి కట్టా వెంకటలక్ష్మి గారికి గల 1/3వ వంతు ఉమ్మడి హక్కు యీజిమెంట్ హక్కులతో సహా.*

మొత్తం మూడు ప్రతులు కలిపి *34 చ॥గ॥ = 29.01 మీ॥లు విస్తీర్ణం గల స్థలము మరియు ఇందలి 1వ ప్రతి నందు గల దాబా ఇల్లు మరియు 2వ ప్రతి నందు గల యీజిమెంట్ హక్కులు, 3వ ప్రతి నందు గల బాత్రూమ్‌లు నందు హక్కులతో సహా.*

బజారు ధర : 14,12,700/-
డి. హెచ్. ఆర్. ధర : 15,00,000/-
జె.డి. ఆర్. ధర : ఇవ్వలేదు
అమీనా ధర : 18,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
బి.సదాశివరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
09-7-25 సెల్: 9441474932